ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## తమిళనాడు ఘటన తరహాలో కేరళలో ఘటన

- బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- ఆరుగురు మృతి..40 మందికి గాయాలు

➤ 2వ పేజిలో..

WEDNUSDAY 22ND APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 35 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 22 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 35 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## ఆర్టీసీ సమ్మె యధాతథం

**ప్రభుత్వంతో చర్చలు విఫలం**

హైదరాబాద్,ఏప్రిల్21 తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె అనివార్యం అయ్యింది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకు వెళుతున్నట్లు జెఏసి ప్రకటించింది. తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశం కీలక మలుపు తిరిగింది. టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలమవడంతో సమ్మె బాట పట్టాలని జేఏసీ నాయకులు నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వంతో జరిగిన తాజా చర్చల్లో సమస్యలకు తక్షణ పరిష్కారం కనిపించలేదని తెలిపారు. ఐఏఎస్ అధికారుల కమిటీ నాలుగు వారాల సమయం కోరగా, దానికి తాము అంగీకరించలేదని వెల్లడించారు. ఇప్పటికే చాలాకాలంగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, మరింత ఆలస్యం సహించలేమని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. జేఏసీ నాయకుల ప్రకటన ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి నుంచే ఆర్టీసీ కార్మికులు సమ్మె ప్రారంభించనున్నారు. ఈ సమ్మె తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రవాణా సేవలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మార్చి 13వ తేదీన సమ్మె నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. సమ్మెకు ముందురోజే చర్చలకు పిలవడం సరైన విధానం కాదని జేఏసీ నాయకులు విమర్శించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత్యంతరం లేక సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అధికారుల కమిటీ సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పినా, స్పష్టమైన హామీ ఇవ్వలేదని తెలిపారు. జేఏసీ నాయకులు కార్మికులకు కీలక పిలుపునిచ్చారు. ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని, సమ్మెను ఐక్యంగా కొనసాగించాలని సూచించారు. అన్ని డిపోల్లో సమ్మె విజయవంతం చేయాలని కోరారు. ఈ సమ్మె కారణంగా బస్సు సర్వీసులు నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి. రోజువారీ

➤ మిగతా 2వ పేజిలో..

# సమ్మె ఆలోచన విరమించండి

- చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి



హైదరాబాద్,ఏప్రిల్21 టీజీఎస్‌ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

- బాధ్యతాయుతమైన వ్యక్తి ఇలాంటి మాటలా
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్ 21 ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. ఓ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడిగా ఖర్గేకు పేరు ఉందని ప్రస్తావించారు. బాధ్యాతాయుతమైన ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై.. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఖర్గే.. మోదీపై పదే పదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడంలో అహోరాత్రులు శ్రమిస్తున్న మోదీని ఉగ్రవాదిగా సంబోధించే ముందు..

➤ మిగతా 2వ పేజిలో..

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం
- ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా
- 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం
- జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 21 ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్‌టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని

➤ మిగతా 2వ పేజిలో..




## తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు

- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేదని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే

➤ 2వ పేజిలో..

## ఉప్పల్‌లో సన్‌రైజర్స్ హ్యాట్రిక్..




**అభిషేక్ బ్యాటుతో, మలింగ బంతితో..**

సొంతగడ్డపై వరసగా మూడో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తడాఖా చూపించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(135 నాటౌట్) సుడిగాలి శతకంతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై మానసికంగా పైచేయి సాధిచిన హైదరాబాద్.. ఇషాన్ మలింగ(4-32) విజృంభణతో ఘన విజయం సాధించింది. పవర్ హిట్టర్లతో నిండిన ఢిల్లీలో నితీశ్ రానా(57) అర్ధ శతకంతో పోరాడినా.. మిడిలార్డర్ మెరవలేదు. ఆఖర్లో హర్ష్ దూబే(3-12) తిప్పేయగా 195కే ఢిల్లీ ఫలితంగా పరిమితమవ్వగా.. ఇషాన్ సేన హ్యాట్రిక్ విజయం, ఎనిమిది పాయింట్లతో ప్లే ఆఫ్స్ బరిలో నిలిచింది. ఐపీఎల్-19లో సన్‌రైజర్స్ హైదరాబాద్ హ్యాట్రిక్ విజయంతో సొంత ప్రేక్షకులను అలరించింది. ఉప్పల్ స్టేడియంలో ఓపెనర్ అభిషేక్ శర్మ (135 నాటౌట్) ఊచకోతతో భారీ స్కోర్ కొట్టిన సన్‌రైజర్స్‌ను బౌలర్లు మళ్లీ నిలబెట్టారు. తొలి మ్యాచ్ ఆడుతున్న మధుషంక ఓపెనర్ పథుమ్ నిశాంక(8)ను ఔట్ చేసి బ్రేకిచ్చాడు. కానీ, నితీశ్ రానా(57), కేఎల్ రాహుల్(37) దూకుడుగా ఆడి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. స్పిన్నర్లు, పేసర్లను దీటుగా ఎదుర్కొన్న రానా బౌండరీలతో భయపెట్టాడు. శివాంగ్ ఓవర్లో రెచ్చిపోయిన అతడు అర్ధ శతకంతో ఆశలు రేపినా. ఇషాన్ మలింగ(4-34) ఢిల్లీకి 11వ ఓవర్లో షాకిచ్చాడు. వరస బంతుల్లో రానాను, సూపర్

➤ మిగతా 2వ పేజిలో..

## అప్పడు కెసిఆర్‌కు.. ఇప్పుడు రేవంత్‌కు

- ఎటిఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్
- రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ బండి విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్21 కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ.9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిపై అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్, రేవంత్ భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు కాంగ్రెస్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని కేంద్ర మంత్రి

➤ మిగతా 2వ పేజిలో..

# ఆర్టీసీ సమ్మె యధాతథం

ప్రయాణికులు ఇబ్బందులు పడతారు. ప్రైవేట్ రవాణాపై ఆధారపడాల్సి రావచ్చు. ప్రభుత్వం, కార్మిక సంఘాల మధ్య త్వరగా పరిష్కారించాలని ప్రయాణికులు ఆశిస్తున్నారు. కార్మికుల సమ్మె తెలంగాణలో కీలక పరిణామంగా మారింది. చర్చలు విఫలం కావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాబోయే రోజుల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, జేఏసీ వైఖరి ఈ సమ్మె భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## అప్పుడు కెసిఆర్‌కు.. ఇప్పుడు రేవంత్‌కు

➢ మొదటి పేజి తరువాయి

ఆరోపించారు. కేంద్రానికి రేవంత్‌రెడ్డి రాసిన లేఖలో ఏముందని అడిగారు. రూ.9వేల కోట్ల అవినీతిపై దర్యాప్తు జరపాలని సీఎం రేవంత్ అంటున్నారని.. మరి లక్ష కోట్ల స్కామ్ గురించి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. రేవంత్ రాసిన లేఖలను కరపత్రాల రూపంలో ఇంటింటికీ పంచుతామన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఒక్కొక్కరూ ఒక్కోలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళలు ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీకి పదవులు ఇస్తే మొత్తం మహిళలకు పదవులు వచ్చినట్టు భావిస్తున్నారన్నారు. విపక్షాల కుటుంబాల్లోని మహిళలకు పదవులు వస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగితే.. సీఎం రేవంత్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్లేస్‌లో కూర్చోవాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు వీగిపోవడానికి స్టాలిన్, రేవంత్ రెడ్డినే కారణమని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ కలవవని.. కలిసి పోటీ చేయమని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని మల్లికార్జున్ ఖర్గే గుర్తుపెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. కశ్మీర్ వేర్పాటువాద ఉగ్రవాది యాసిన్ మాలిక్‌తో చర్చలు జరిపిన విషయం ఖర్గేకు గుర్తులేదా..? అని ప్రశ్నించారు. ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. రాజకీయాల్లో మరీముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమని.. కానీ ఈ ప్రయత్నంలో వ్యక్తిగత దూషణలకు చోటులేదని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ కావాల్సినంత విషం కక్కారని ఆగ్రహించారు. ఎన్నికల ప్రచారంలో మహిళలు తమను ద్వేషిస్తున్నారని తెలిసి ఆవేదనతో, ఆక్రోషంతో ప్రధానమంత్రి మీద ఇలాంటి విమర్శలు చేయడం సరికాదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్‌టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరిచారు. వెంటనే ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్ళైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు. గుంటనక్క నిన్న ఢిల్లీ వెళ్లి ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిసిందన్నారు. ప్రాజెక్టుల్లో అవినీతి నుంచి బయటపడేందుకు ఆర్ఎస్ఎస్‌తో చర్చలు జరిపారంటూ కవిత ఆరోపించారు. ఈనెల 25న తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని, ప్రజలందరికీ ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతు న్నామని చెప్పారు. పార్టీ ఆవిర్భావ సభకు సిరిసిల్ల నుంచి పార్టీ కార్యకర్తలు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే క్యాడర్ వాహనాలకు ఎలాంటి ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు, అధికార యంత్రాంగాన్ని కోరారు.

## తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

### రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్21 తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్ధలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

# ఉప్పల్‌లో సన్‌రైజర్స్ హ్యాట్రిక్..

➢ మొదటి పేజి తరువాయి

డెలివరీతో డేవిడ్ మిల్లర్(0)ను బౌల్డ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. హ్యాట్రిక్ బంతికి వికెట్ కాపాడుకున్న ట్రిస్టన్ స్టబ్స్(27).. సమీర్ రిజ్వీ()తో.. అప్పటికే అవసరమైన నెట్ రన్‌రేటు 15 దాటింది. రివర్స్ స్కూప్ షాట్లు ఆడుతూ బౌండరీలు సాధిస్తున్న స్టబ్స్‌ను మలింగ బోల్తా కొట్టించాడు. దాంతో, ఐదో వికెట్‌కు 59 రన్స్ భాగస్వామ్యానికి తెరపడింది. 18 బంతుల్లో 66 రన్స్ అవసరమవ్వగా.. మలింగ ఓవర్లో అనికేత్ క్యాచ్‌తో ఇంప్యాక్ట్ సబ్ అశుతోష్ శర్మ(14) పెవిలియన్ చేరాడు. అక్షర్ పటేల్ (2)సైతం విఫలమవ్వగా సన్‌రైజర్స్ 47 పరుగుల తేడాతో జయభేరి మోగించింది.

### అభిషేక్ సునామీ

ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మ(135 నాటౌట్ : 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 సిక్సర్లు) శివాలెత్తిపోయాడు. ఆరంభం నుంచి వీరకొట్టుడు ఆటతోఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల భరతం పట్టిన ఈ చిచ్చరపిడుగు ఐపీఎల్‌లో రెండో శతకంతో మెరిశాడు. ట్రావిస్ హెడ్(37) విఫలమైనా జోరు చూపిన అభిషేక్.. తన మార్క్ విధ్వంసంతో చెడుగుడు ఆడుకున్నాడు. ఆఖర్లో క్లాసెన్(37 నాటౌట్) దంచేశాడు. ముకేశ్ కుమార్ వేసిన చివరి ఓవర్లో 4, 6, 4, 4 తో సన్‌రైజర్స్‌కు భారీ స్కోరందించాడు. అభిషేక్ మెరుపులకు ఇషాన్, క్లాసెన్ దూకుడు తోడవ్వగా సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో 2 వికెట్ల నష్టానికే 242 రన్స్ కొట్టింది.

# తమిళనాడు ఘటన తరహాలో కేరళలో ఘటన

### బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

### ఆరుగురు మృతి..40 మందికి గాయాలు

తిరువనంతపురం,ఏప్రిల్ 21 తమిళనాడు విరుదునగర్‌లోని బాణసంచాలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటన మరువక ముందే.. కేరళలో మరో విషాదం నెలకొంది. త్రిస్సూర్‌లోని ఓ బాణసంచా ఉత్పత్తి కేంద్రంలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు మృతిచెందారు. మరో 40 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరిలో 8 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. త్రిస్సూర్ తిరువంబడిలోని ఓ బాణసంచా తయారీ యూనిట్లో ఈ సంఘటన జరిగింది. ఈనెల 24న జరగాల్సిన నమూనా బాణసంచా కోసం ఆ కేంద్రంలో సామగ్రిని ఉత్పత్తి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో ఆ శబ్దం సుమారు కొన్ని కిలోమీటర్ల మేర వినిపించినట్టు స్థానికులు తెలిపారు. తొలుత దీన్ని భూప్రకంపనలుగా భావించినట్టు వారు తెలిపారు. పేలుడు అనంతరం ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే.. నల్లటి పొగలు, మరోసారి పేలుడు సంభవించిన కారణంగా సహాయక చర్యలు కష్టతరంగా మారాయని అక్కడి అధికారులు వెల్లడించారు. ఆ యూనిట్లో పేలని బాణసంచా పదార్థాలు ఇంకా ఉన్నాయనే అనుమానంతో.. అత్యంత జాగ్రత్తగా సహాయక కార్యకలాపాలు సాగుతున్నాయి. పేలుడుకు గల కచ్చితమైన కారణాలేమిటో ఇంకా తెలియరాలేదు.

# తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు

- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేదని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే

చెన్నై,ఏప్రిల్ 21 కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమ య్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది అన్నాడీఎంకే–భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీన పరచడమే నని విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారం నాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడానని, మోదీని టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ ఒకే వేదిక నుంచి ప్రచారం సాగించకపోవడంపై అడిగినప్పుడు, ఆ విధంగా చూడకూడదని, ప్రతి ఒక్కరూ ప్లానింగ్ ప్రకారమే ప్రచారం చేస్తుంటారని చెప్పారు. 'నేను ఒకచోట నుంచి ప్రచారం చేస్తే, రాహుల్ మరో చోట ఉంటారు. ఎవరు ఎక్కడ ప్రచారం చేసినా సమష్టి ఆలోచనతోనే ప్రచారం సాగుతుంది. అంతా కలిసికట్టుగా పోరాటం సాగించాం. మేము గెలుస్తాం' అని ఖర్గే సమాధానమిచ్చారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ సంబిత్

పాత్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌కు ఆయన చేసిన వ్యాఖ్యలు అద్దంపడతాయన్నారు. ఆయన నోరుజారి ఈ వ్యాఖ్యలు చేయలేదని, ఉద్దేశపూర్వకంగా చేసినవేనని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిరోజూ తన ప్రసంగాల్లో ప్రధానిని నిందిస్తుంటారని, ఈరోజు రాహుల్ తరఫున మల్లికార్జున్ ఖర్గే ఆపని చేశారని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ ఒసామా బిన్ లాడెన్‌ను ఒసామాజీ అని, జకీర్ నాయక్‌ను శాంతిదూత అని సంబోధిస్తుంటుందని ఎద్దేవా చేశారు. ప్రధానిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిందించినా ప్రజలు శిక్షిస్తూనే వచ్చారని, ఈసారి కూడా ప్రజలు గట్టి సమాధానం ఇస్తారని అన్నారు.

## విజయవాడలో మున్సిపల్ వర్కర్స్ ధర్నా

విజయవాడ,ఏప్రిల్ 21 మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పని బంద్ చేసి మున్సిపల్ కార్మికులందరూ విజయవాడ అలంకారీ సెంటర్ దగ్గర ఉన్న ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు టి.ప్రవీణ్ అధ్యక్షత వహించారు. సి.పి.ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ కార్మికులకు మార్చి నెల జీతం ఇవ్వకపోగా చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ కు రూ. 76 లక్షలు ఇచ్చారని అన్నారు. రోడ్డు ఊడ్చే మున్సిపల్ కార్మికులకు జీతాలు వేయడానికి చేతులు రాలేదని మండిపడ్డారు. కార్మికులు పస్తులు పడుకుంటే ప్రభుత్వం పండగ చేసుకుంటుందని, అందుకనే రాబోయే కాలంలో కార్మికులకు జీతాలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# మున్సిపల్ కార్మికుల ఆందోళన

### బకాయిలు చెల్లించాలని డిమాండ్

అనంతపురం,ఏప్రిల్ 21 రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నేతలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల జీతాల కోసం స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఒక్కరోజు మెరుపు సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ కార్మికులకు. బకాయి ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజా మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏటీఎం నాగరాజు నాగభూషణం, నగర అధ్యక్ష కార్యదర్శులు. గోపాల్ సాకే తిరుమలేశు. ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు, ఓబుళపతి, మల్లికార్జునలు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతుంటే రెండు నెలలు గడుస్తున్న. జీతాలు రాని పరిస్థితి నెలకొందన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి కార్మికులు బలవుతున్నారని ధ్వజమెత్తారు. సకాలంలో కార్మికుల వేతనాల బిల్లు తయారుచేసిన వాటి ఆమోదము అప÷–లోడింగ్ లో అధికారుల నిర్లక్ష్య వైఖరి దారుణమన్నారు. ఇప్పటికే చదువుతున్న పిల్లలకు. పరీక్షలు పూర్తయ్యాయి. స్కూళ్లు, కాలేజీలు తొందరలోనే ఓపెన్ అయ్యే పరిస్థితి. ఇప్పటికే ఇంటి అ÷–దదెలు కట్టలేక. నిత్యవసర సరుకులు లేక. అధిక వడ్డీలకు డబ్బు తీసుకొని. వడ్డీలు చెల్లించలేని దుర్భర పరిస్థితుల్లో. కార్మికులు బతికిడుస్తున్నారు. అలాగే. మున్సిపల్ కార్మికుల సమస్యలు. చనిపోయిన వారి కుటుంబంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని. రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచి. వారి బిడ్డలకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు కమిషనర్. జస్వంత్ రావు కు వినతి పత్రం చల ఇచ్చారు మంగళవారం సాయంకాలం లోగ జీతాలు కార్మికుల ఖాతాలో జమ కాకపోతే. ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి. ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ. కోశాధికారి. లక్ష్మీ నరసమ్మ. సహాయ కార్యదర్శి. బండారి ఎర్రి స్వామి. బంగాళా రాఘవ. శశింద్ర కుమార్. వరలక్ష్మి. మరియమ్మ. ఇమాంబి. ఆదినారాయణ జయరాం. పెన్నా కమల్. మురళి తదితరులు పాల్గొన్నారు.

# 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు

### తాజా రాజకీయ పరిణాలపై చర్చించే ఛాన్స్



హైదరాబాద్,ఏప్రిల్ 21 భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు పాల్గొననున్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ అంతర్గత సమన్వయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ సమగ్ర సమీక్ష చేయనున్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా డి. రవి ప్రసాద్ నియామకం



వనపర్తి జిల్లా అక్షరం క్రైమ్ ప్రతినిధి ఏప్రిల్ 21:

వనపర్తి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇది ఒక్కరో ఇద్దరో వళ్ళ అయ్యేది కాదని ఏదైనా ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలని, అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదనే చందంగా ఉంది ప్రస్తుత సమాజం. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు పుట్టుకు రావాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎక్కడ చూసినా అవినీతి, ఎటుచూసిన స్వార్థ రాజకీయాలు కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఫౌండర్ మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, వనపర్తి జిల్లా అధ్యక్షులుగా డి రవిప్రసాద్ పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన అబ్దుల్ రహీం సార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ బాధ్యతతో సమాజ శ్రేయస్సు కోసం ముందుకు సాగుతామని చట్టాలపై అవగాహన కల్పించే క్రమంలో అడుగులు ముందుకు వేస్తామని త్వరలోనే మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మీడియాతో ఒక ప్రకటనలో అధ్యక్షులు డి రవి ప్రసాద్ అన్నారు.

## టీబీ స్క్రీనింగ్ క్యాంపులో206 మందికి వైద్య పరీక్షలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 21:

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త భారత్ అభియాన్ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన టీబీ స్క్రీనింగ్ క్యాంపులో 206 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 78 మందికి ఎక్స్-రే తీసి పరీక్షించి అవసరమైన వారికి మందులను అం దజేశారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.స్రవంతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ లు సుధీర్, అశోక్ కుమార్, పోగ్రాం అదికారి కమలహాసన్, సిహెచ్వి రామ్ కిషన్, సూపర్వైజర్లు సుజన, సులోచన, టీబీ సూపర్వైజర్ చం ద్రారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి, వేణుగోపాల్ రెడ్డి, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు దయామణి, గడెం రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల,కళాశాలలో షెడ్డు ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాల/ కళాశాల లో విద్యార్థినులకు అవసరామైన షెడ్డు ను లయన్ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ స్వంత ఖర్చులు లక్షా 10 వేలతో నిర్మించిన షెడ్డు ను మంగళవారం డాక్టర్ కాపా మురళీ కృష్ణ ,వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అమ్మాయిల చదువు ఈ సమాజానికి ఎంతో అవసరమని వారి విద్య పట్ల ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలన్నారు. అనంతరం 2026 ఇంటర్ పరీక్షల లో ఆధ్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులు సంజన, ఎస్ కె కరిష్మా, సాత్విక,స్రవంతి లను సన్మానించారు. డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ ,ప్రపంచం లో అత్యంత శక్తివంతమైనది విద్య ఒక్కటే అన్నారు. నలుగురు విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. అధ్యాపక బృందాన్ని కూడా అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ గురుకుల పాఠశాల 40 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థినులను తీర్చి దిద్ది ఉన్నత శిఖరాలకు చేర్చారని అన్నారు. కార్యక్రమం లో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డి శిరీషా ఉపాధ్యాయ,అధ్యాపక బృందం,లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో తేళ్లూరి సులేమాన్ మృతి..





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం విప్పల మడక గ్రామంలో తేళ్లూరి సులోమాన్ (60) అనే వృద్ధుడు వడదెబ్బతో అస్వస్థ గురై వైద్య చికిత్స పొందుతూ మృతి చెందాడు ..వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన సులేమాన్ వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు రేకుల షెడ్డులో నివసిస్తూ ఉండటంతో గత నాలుగు రోజుల క్రితం ఎండ వేడిమి తట్టుకోలేక అస్వస్థతకు గురయి మృతి చెందాడు మృతునికి భార్య ఒక కుమార్తె ఉన్నారు



తేల్లూరి

# రైతులు, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి డిసిసి బ్యాంకు సేవలు అవసరం





- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- రఘునాథపల్లిలో డీసీసీ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 21: గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు రైతుల ఆర్థిక పరిపుష్టి కోసం డీసీసీ బ్యాంకు సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో రఘునాథపల్లిలో ఏర్పాటు చేసిన 35వ నూతన శాఖను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపి కడియం కావ్య ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపి కడియం కావ్యతో పాటు స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై మాట్లాడారు. రైతులు, మహిళలు ఆర్థికంగా బలపడేందుకు బ్యాంకింగ్ సేవలు ఎంతో దోహదపడతాయని, డీసీసీబీ నూతన బ్రాంచి ప్రారంభం కావడం సంతోషకరమని, బ్యాంకు ఏర్పాటుతో ప్రజలు, రైతులు, మహిళలకు బహుళ ప్రయోజనాలు కల గనున్నాయని అన్నారు. వ్యవసాయ భూమిని ఆధారంగా చేసుకుని డీసీసీబీ రైతుల పిల్లలకు విద్యా రుణాలు, బంగారుఅభరణాలపై తక్కువ వడ్డీకి ఎక్కువ రుణాలు అందించడం అభినందనీయమని, వరంగల్ డీసీసీబీ ఆర్థిక పరిపుష్టి కలిగిన సంస్థగా ప్రజా సేవతో పాటు రైతు సేవలో ముందంజలో ఉండడం సంతోషకరమన్నారు. బ్యాంకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదని, నాబార్డు సహకారంతో డీసీసీ బ్యాంకులు మరింత బలోపేతమవుతున్నాయని, ప్రతి మండలంలో ఇలాంటి బ్యాంకు ఉ ఉంటే గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని అన్నారు. రైతులతో పాటు స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యులు డీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత పురోగతి సాధించాలని కోరారు. అనంతరం మండలానికి చెందిన 30 స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ. 2.50 కోట్ల విలువైన చెక్కులను ఎంపి కడియం కావ్యతోపాటు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాబార్డు డిడిఎంలు చంద్రశేఖర్, చైతన్య రవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి, డిఆర్డీఏ ఏపిడి నూరోద్దిన్, తహసీల్దార్ రాజేష్ రెడ్డి, ఇన్చార్జీ ఎం పిడివో వెంకటేశ్వర్లు, బ్రాంచి మేనేజర్ కోట సతీష్ కుమార్. సర్పంచ్ బొల్లం ఉమారాణి, ఐకేపి ఏపిఎం వినీల, బెల్దే నాగన్న, కోళ్ల రవి గౌడ్, లింగాజీ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మహమ్మద్ భాషామియా, తోటకూరి రమేష్, పర్ష సిద్దేశ్, తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు రైతులు పాల్గొన్నారు.



## రామగుండం రైల్వే స్టేషన్ సమస్యలపై డీఆర్ఎంతో చర్చ -- మెమొరాండం సమర్పణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 21: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ సికింద్రాబాద్ నుంచి ఇన్స్పెక్షన్ భాగంగా రామగుండం రైల్వే స్టేషన్‌కు వచ్చిన డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్‌ను డివిజనల్ రైల్వే బోర్డు మెంబర్ స్థానిక కాంగ్రెస్ నాయకుడు అనుమాస శ్రీనివాస్ పలు సమస్యలను వివరించి మెమొరాండం సమర్పించారు.

ఈ సందర్భంగా రామగుండం రైల్వే స్టేషన్‌లోని రెండవ నెంబర్ ప్లాట్‌ఫారంపై మరుగుదొడ్ల ఏర్పాటు అవసరాన్ని ప్రతిపాదించారు. అలాగే పలు సూపర్‌ఫాస్ట్ రైళ్లకు రవీంద్రఖని, కొలనూరు ప్రాంతాల్లో నిలుపుదల కల్పించాలని కోరారు. బలార్ష నుండి కాజీపేట వరకు నడుస్తున్న ప్యాసింజర్ రైలును సికింద్రాబాద్ వరకు పొడిగించడంతో పాటు సమయ మార్పు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ మెమొరాండాన్ని డివిజనల్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ సమర్పించారు. సమస్యలను శ్రద్ధగా విన్న డీఆర్ఎం గోపాలకృష్ణన్, వీటి పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ




ఇచ్చారు.అలాగే పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు కూడా మెమొరాండం అందజేశారు. ఈ సమస్యలను ఉన్నత రైల్వే అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దండుగుల రమేష్, బాబులాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరల్ ఫోటో



సోమవారం రోజు కాటారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా కార్యక్రమం బహిరంగ సభ సంధర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కటౌట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అభిమానులు ఫోటోలు దిగి సోషల్ మీడియా లో షేర్ చేయడం తో ఈ కటౌట్ వైరల్ గా మారింది. జిల్లా వాలీబాల్ స్పోర్ట్స్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ ను క్రింది ఫోటో లు చూడవచ్చు.

## ఇటుక బట్టీ ని సందర్శించిన జడ్జి గణేష్



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 21, అక్షరం న్యూస్

కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన బాలిక కుటుంబాన్ని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మంగళవారం పరామర్శించారు. బాధిత కుటుంబం పనిచేస్తున్న ఇటుక బట్టీ కి వెళ్లి మృతి వివరాలను బాలిక తల్లిదండ్రులతో అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ఇటుక బట్టీల్లో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని ఇటుక బట్టీ యజమానికి సూచించారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా బాధిత కుటుంబానికి తగు సహాయం అందించడం జరుగుతుందని, దాడికి సంబంధించిన వివరాల నివేదికను జిల్లా జడ్జికి పంపించడం జరుగుతుందని జడ్జి గణేష్ తెలిపారు. జడ్జి వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, ఏజీపీ దూడం ఆంజనేయులు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

## దాసాంజనేయ స్వామి ఆలయంలో డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణదంపతుల పూజలు ...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన తర్వాత మొదటి సారి వైరా ప్రాజెక్టు అలుగులు వద్ద ఉన్నటువంటి దక్షిణ ముఖ దాసాంజనేయ స్వామి ఆలయాన్ని ఈరోజు వైరా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపా చంద్రకళ మురళి దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా వారు ఆలయంలో దాసాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు శ్రీ ఆదిత్య అనంతరామ శర్మ వారిని స్వామి వారి శేషవస్త్రం తో సత్కరించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.. అదే విధంగా తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపా చంద్రకళ దంపతులను సన్మానించారు. అదేవిధంగా బండారుపల్లి రవీంద్రబాబు కూడా శాలువాతో వారిని సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపా చంద్రకళ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అదే విధంగా ప్రస్తుతం ఆలయానికి. శాంక్షన్ అయిన శంకుస్థాపన చేసినటువంటి రోడ్డు నిర్మాణము ,కల్వర్టు త్వరగా పూర్తి చేయుటకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న సంకా ధర్మారావు – రమ్యకృష్ణ కుమారి దంపతుల్ని అదేవిధంగా జన్మదినోత్సవం జరుపుకుంటున్న కొత్తూరు వెంకటరమణమనవరాలు ఉషా అక్షయ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆదిత్య అనంత రామ శర్మ అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు, జాలాది కోటేశ్వర రావు, కొత్తూరి వెంకటరమణ , గుంటి రవి , శ్రీ మిట్టపల్లి కిరణ్ కుమార్ తాళ్లపల్లి కృష్ణారావు, శ్రీమతి రాయల అన్నపూర్ణ, మేకా నాగేశ్వర రావు,హరి రమేష్, గ్రంధె విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..



## జుట్టు రాలే సమస్య ఉన్నవారు ఎలాంటి వైద్య పరీక్షలను చేయించుకోవాలి..?

జుట్టు రాలడం సాధారణంగా సౌందర్య సాధనాలను ఎక్కువగా వాడడం వల్ల జరుగుతుందని చాలా మంది భావించినప్పటికీ, వైద్య నిపుణుల ప్రకారం ఇది శరీరంలో ఉన్న పోషక లోపాలు, హార్మోన్ అసమతుల్యతలు లేదా ఆటోఇమ్యూన్ వ్యాధుల సంకేతంగా ఉండొచ్చు. జుట్టు పలుచబడటం లేదా తరచుగా రాలిపోవడం వంటి సమస్యలు ఉన్నప్పుడు, కొన్ని రక్తపరీక్షలు అసలు కారణాన్ని గుర్తించడంలో సహాయపడతాయని చర్మ వైద్యులు చెబుతున్నారు. జుట్టు రాలే సమస్యతో బాధపడే వారు కొన్ని ముఖ్యమైన ల్యాబ్ పరీక్షలు చేయించుకోవడం మంచిదని వైద్యులు తెలియజేస్తున్నారు.

### సీరమ్ ఫెరిటిన్, విటమిన్ బి12 టెస్టులు..

ఈ పరీక్షల్లో ముఖ్యంగా సీరమ్ ఫెరిటిన్ స్థాయిలను పరిశీలిస్తారు. ఇది శరీరంలో ఐరన్ నిల్వలను తెలియజేస్తుంది. భారతీయుల్లో దీర్ఘకాలంగా జుట్టు రాలడానికి తక్కువ ఫెరిటిన్ ఒక ప్రధాన కారణమని వైద్యులు పేర్కొంటున్నారు.

# ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో
- పఠన సామర్థ్యంలో గణనీయమైన పురోగతి..
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో
- ప్రత్యేక పాఠ్యసామగ్రి..
- ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.







ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)

ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఆరు



నెలలుగా జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం వల్ల విద్యార్థుల పఠన సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు స్వతంత్ర సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైందని తెలిపారు. ఈ పురోగతిపై వారు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పఠన సామర్థ్యం అత్యంత కీలకమని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నిర్వహించామని, వారానికి ఒకసారి అంచనాలు నిర్వహిస్తూ, ఫలితాల ఆధారంగా వ్యూహాలను మారుస్తూ ముందుకు తీసుకెళ్లామని అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక పాఠ్య సామగ్రిని రూపొందించా మని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వారికి వేర్వేరు విధానాలు అమలు చేశామని తెలిపారు. ఏఐ సాంకేతికతతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేసి, ఉపాధ్యాయులపై అంచనాల భారం లేకుండా సులభంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేయగలిగే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆనంద దాయకంగా రూపొందించడంతో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారని పేర్కొన్నారు. డిసెంబర్ నెల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు వేర్వేరు పాఠ్య సామగ్రిని అందించామని, రోజూ పాఠశాల సమయాల్లోనే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల, విద్యార్థుల కార్యకలాపాలు, కథల పఠనం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికను అమలు చేశామని వివరించారు. అక్షరాలు, పదాలు, వాక్యాలు అనే మూడు స్థాయిలలో విద్యార్థుల పఠన సామర్థ్యాల అంచనా నిర్వహించామని తెలిపారు. అక్టోబర్‌లో కార్యక్రమం ప్రారంభించినప్పుడు సుమారు 55 శాతం విద్యార్థులు అక్షర స్థాయిలో, 34 శాతం పదాల స్థాయిలో, 11 శాతం వాక్య స్థాయిలో ఉన్నారని చెప్పారు.

21 వారాల కృషి ఫలితంగా ప్రస్తుతం 29 వేల మంది విద్యార్థుల్లో 85 శాతం మంది వాక్యాలు చదవ గలుగుతున్నారని, మొత్తం 21,309 మంది విద్యార్థులు వాక్య పఠనంలో నైపుణ్యం సాధించామని తెలిపారు. పిల్లలు సహజంగానే ఆసక్తి కలిగినవారని, వారికి పఠనంపై నమ్మకం పెరిగితే వారు మరింత జ్ఞానం స్వయంగా సంపాదించ గలరని అన్నారు. జిల్లాలోని పలు శాఖల అధికారులు కూడా పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, వెనుకబడిన మండలాలు, క్లస్టర్లలో మెరుగుదలకు సహకరించారని తెలిపారు. ఎన్నికలు, దసరా సెలవులు వంటి అనేక అంతరాయాలు వచ్చినప్పటికీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించా మని, అందువల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. ప్రతి బుధవారం అంచనా ఫలితాలను విశ్లేషిస్తూ, నిరంతర కృషితో 11 శాతం నుంచి 85 శాతం వరకు సాధించిన ఈ ప్రయాణం ఒక్క రోజులో సాధ్యంకాలేదని, ప్రతి వారం మెరుగుదల సాధించామని తెలిపారు. ఈ విజయానికి ఉపాధ్యాయులు,






సిబ్బంది అందరూ గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. తాను యూపిఎస్సి సన్నద్ధతలో ఉన్న సమయంలో అజర్ నివేదికల్లో 5వ తరగతి విద్యార్థుల్లో 55 శాతం మంది 2వ తరగతి పుస్తకాలు కూడా చదవలేరని పేర్కొనబడిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పుడు పరిస్థితి మారిందని అన్నారు. ఫిబ్రవరి 2026లో రాజజు~ు బృందం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేసిందని తెలిపారు. ఇదే సమయంలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ డేటా కూడా ఇదే స్థాయిలో ఉందని, డేటాలో ఎలాంటి వ్యత్యాసం లేకపోవడం ఈ కార్యక్రమం సమర్థతను నిరూపిస్తుందని తెలిపారు. మంచి పఠన నైపుణ్యాలు ఉండటం వల్ల విద్యార్థులు ఇతర విషయాలను సులభంగా అర్థం చేసుకుని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించు కుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పద పఠనం సగటు 29 శాతం కాగా, ఖమ్మం జిల్లాలో 53 శాతం ఉందని, వాక్య పఠనం రాష్ట్రంలో 32 శాతం కాగా, ఖమ్మంలో 52 శాతం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గణితం వంటి ఇతర విషయాలలో కూడా విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో సహాయపడుతోందని అన్నారు. ఇప్పటికే విద్యార్థులకు ఒక గొప్ప నైపుణ్యాన్ని అందించామని, రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు వాక్యాలు చదవగలిగే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. తదుపరి దశలో విద్యార్థుల పఠన వేగాన్ని పెంపొందించడం, అర్థ గ్రహణ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నిమిషానికి 30, 40, 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను నిర్దేశించి పని చేయాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ఈ రోజు సివిల్ సర్వీసెస్ డే కావడం, ఇదే రోజు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విజయోత్సవాన్ని జరుపుకోవడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం అందరూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత ఆరు నెలల్లో 75 శాతం మేర పఠన సామర్థ్యంలో వృద్ధి సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విద్యార్థుల పాఠన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి ఉపయోగపడేలా చేయాలని సూచించారు. అనంతరం ఈసిఆర్ అమలులో ఉత్తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు మెమోంటోలు అందజేసి, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన మల్లి బాబు యాదవ్, సర్పంచ్ రమాదేవి ..

- కొలిక్కిరాని రుక్కితండా గ్రామపంచాయతీ భవననిర్మాణం పై వినతి పత్రం ..
- చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)

కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం అధికారుల నిర్లక్ష్యం వలన నిర్మాణ దశలోనే ఆగిపోయిందని, దీనిపై ఎండిఓ కార్యాలయం ఎదుటశనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టినప్పటికీ, అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ, ఎలాంటి స్పందన లేదని, అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై వ్యవహారాన్ని పక్కన పెడుతున్నారని మంగళవారం నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఎండిఓ రవీందర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, దీనిపై సోమవారం గ్రీవెన్స్ లోకూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, సమస్య పరిష్కారం కాకున్నట్లయితే పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ను కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని, అధికారులపై చర్యలు తీసుకొని, గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలని, లేకున్నట్లయితే కాంట్రాక్టర్ తీసుకున్న 3 లక్షల 75000 రూపాయలను తిరిగి చెల్లించాలని రుక్కి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ రమాదేవి, కామేపల్లి మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఎండిఓ రవీందర్ కు గ్రామ పంచాయతీ భవనం విషయంలో తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించిన తర్వాత వారు మాట్లాడుతూ నాటి పంచాయతీ సెక్రటరీ రాజేష్, పి ఆర్ ఏ ఈ వాసు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై భూదాన యజమానితో ఎలాంటి అగ్రిమెంటు గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా చక చక బేస్ మెంట్ లెవెల్ కట్టించి డబ్బులు ట్రెజరీ నుండి డ్రా చేయించడం జరిగిందని, భవనం పూర్తి చేయకుండా దానిని నిర్లక్ష్యంగా వదిలేసారని, ఈ విషయమై ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడంలేదని, ఈ విషయంలో ఉన్నతాధికారుల పాత్ర కూడా ఉన్నదేమోనని అనుమానంగా ఉందని ఎమ్మెల్యేకు విన్నవించగా వారు స్పందించి గ్రామపంచాయతీ భవనం నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటానని, త్వరలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. . చర్యలు తీసుకోకుండా ఉన్నట్లయితే తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గుగులోతు మంగ్య, గుగులోతు కిషన్, ఉబ్బని నాగార్జున కురుసం రామ్మూర్తి, కురసం రవి చిన్నబోయిన వీరబాబు, లాకావత్ నరేష్ మేకల మల్లికార్జునరావు, ముత్తబోయిన సత్యనారాయణ కానబోయిన బిక్షం, చల్ల రవి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు..

- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన..
- వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్
- సర్పంచ్ కటిక కిరణ్ కుమార్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21/ తల్లాడ (అక్షరం న్యూస్)

ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ సంజీవరెడ్డి భవనం నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పుట్టినరోజున సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతి సత్యనారాయణ గౌడ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ .ఈ కార్యక్రమంలో నూతి సత్యనారాయణ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన వారు తల్లాడ మండలం మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీను,భూక్య అంజయ్య, జిల్లా కార్యదర్శి మర్సకట్ల బాబు, గుజ్జర్లపూడి చింటూ, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్‌కు శంకుస్థాపన

- అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం.
- పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్న.
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు



సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 21, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా నిర్మించేందుకు రూ.12 కోట్ల నిధులతో చేపట్టే పనులకు చెరువు వద్ద మంగళవారం రోజున సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ, చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న చెరువు అభివృద్ధి తో సుల్తానాబాద్ తో పాటు పలు గ్రామాల పంట పొలాలకు ఆయకట్టు స్థిరీకరణ పెరుగుతుందన్నారు. కట్ట అభివృద్ధితో రవాణా సౌకర్యం మెరుగు పడుతుందన్నారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకుగాను టూరిజం శాఖతో రూ. మరో 2 కోట్ల నిధులను మంజూరీ కూడ చేయిస్తానని హామీ ఇచ్చారు.ఇప్పటికే పట్టణంలో ప్రధాన రోడ్లను వెడల్పు చేసి సిసి రోడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందని, పూసాల రోడ్డు సెంట్రల్ లైటింగ్ లాగే అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు రోడ్డు వెడల్పు చేసి ఆధునికరించి ఏర్పాటు చేసిన సెంట్రింగ్ లైటింగ్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్టు తెలిపారు. ప్రధాన రోడ్ల నుండి మార్కండేయ కాలనీ, శ్రీరాములపల్లి గ్రామాలకు రోడ్లు నిర్మించినట్లు వివరించారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆఫీసుకు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు కొత్త భవనాలు నిర్మిస్తామని తెలిపారు. తాను పుట్టింది శివ పల్లి గ్రామంలో అయినప్పటికీ పెరిగింది మాత్రం సుల్తానాబాద్ పట్టణం లోనేనని అందుకే సుల్తానాబాద్ పై తనకు మమకారం ఉందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇలాంటి అభివృద్ధి, సంక్షేమం జరగన్నప్పటికీ మౌనంగా ఉన్నారని, తమ హయాంలో కూడా ఇలా మౌనంగా ఉండకూడదని, ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా కార్యరూపంలోకి తీసుకు వస్తున్నానని వచ్చే ఎన్నికల నాటికి హామీలు తీర్చి ఓట్లు అడుగుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, స్థానిక కౌన్సిలర్ గాదాసు మంజుల తో పాటు పట్టణ కౌన్సిలర్లు, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ, డీఈఈ, ఏ.ఈ, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పెంచాలి ..

- ఇరవై ఆరు క్వింటాళ్ల నిబంధన ఎత్తివేయాలి ..
- గన్ని సంచులు, లారీలు అవసరమైన మేరకు సరఫరా చేయాలి ..
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో
- తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన..
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)

కొణిజర్ల:- అవసరమైన గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఎకరాకు 26 క్వింటాళ్ల కొనుగోలు నిబంధన ఎత్తివేయాలి అని, మొక్కజొన్న పంట సాగు చేసి ఆన్లైన్ లో పేర్లు మిస్ అయిన రైతుల నుంచి కుడా కొనుగోలు చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి అని, గన్ని సంచులు లారీలు అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కొణిజర్ల మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు, తహశీల్దార్ అరుణ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న సాగు చేసిన మండలాల్లో కొణిజర్ల కూడా మొదటి ఐదు స్థానాల్లో ఉందని , అవసరమైన మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులను ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, ఎకరాకు 26 క్వింటాళ్ల కొనుగోలు నిబంధన ఎత్తివేయాలి అని ఈ సీజన్లో మొక్కజొన్న ఎకరాకు 45 నుంచి 55 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది అని ప్రభుత్వం విధించిన పరిమితి తో మరో ఇరవై క్వింటాళ్ల తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు రైతులు విక్రయం చేసే విధానం మూలంగా నష్టపోతున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం మొత్తం పంట కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేటికీ ప్రారంభం చేయలేదు అని అన్నారు. గన్ని సంచులు లారీలు అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ, సిఐటియు నాయకులు చెరుకుపల్లి కుటుంబ రావు, సంక్రాంతి పురుషోత్తం, యనమద్ది రామకృష్ణ లింగాల డెవిడ్ విజయరాజ్,గుడిమల్ల దేవసాయం,సూరనకంటి జానికిరాములు, గుమ్మా సాయి, బందారు వెంకన్న,బలమాల యోహాను, రైతులు తదితరులు పాల్గొన్నారు.



### మధిర సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద

# బాధిత రైతులకు సత్వరమే 100%పరిహారం అందించాలి ..

- నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి ..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి
- బొంతు రాంబాబు, రైతు పోరాట కమిటీ నాయకులు దీవెల వీరయ్య, సీతారామ రెడ్డి
- బాధిత రైతులు ఖమ్మం కలెక్టరేట్
- ఎదుట ధర్నా, అదనపు కలెక్టర్ కి వినతి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21( అక్షరం న్యూస్)

ఖమ్మం:- ఖమ్మం జిల్లా మధిర సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద లో నష్ట పోయిన బాధిత రైతులకు సత్వరమే వంద శాతం పరిహారం ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రైతులు అవసరాలకు ఆర్థిక సహాయం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, బాధిత రైతుల పోరాట కమిటీ కన్వీనర్ దీవేల వీరయ్య, కో కన్వీనర్ గువ్వల సీతారామ రెడ్డి డిమాండ్ చేశారు, సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులు మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు, అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, బాధిత రైతుల పోరాట కమిటీ కన్వీనర్ దీవేల వీరయ్య కో కన్వీనర్ గువ్వల సీతారామ రెడ్డి మాట్లాడుతూ రైతులు గత వ్యవసాయ సీజన్లో మిర్చి ధర తక్కువ ఉండటంతో ధర పెరుగుతుందని ఆశతో కోల్డ్ స్టోరేజీలో మిర్చి నిల్వ పెట్టారని అగ్ని ప్రమాదం మూలంగా రైతులు సర్వం కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతులకు 100% ఇన్సూరెన్స్ వచ్చే విధంగా సహాయవ అందించాలని డిమాండ్ చేశారు తక్షణం రైతు అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి రైతులు మాదుకోవాలని విజ్ఞప్తి చేశారు గత సీజన్లో 11 వేల రూపాయల ధర ఉండటంతో రైతులు పెట్టిన పెట్టుబడి తిరుగు రాదని అప్పులు తెచ్చుకుని కుటుంబాలు పోషించుకున్న పరిస్థితి ఉందని మార్చి 20 న 19500 ధర క్వింటాలకు పలకటంతో మిర్చి అమ్ముకొని అప్పులు తీర్చుకుందాం అని ఆశతో కోల్డ్ స్టోరేజ్ కి వెళ్ళిన రైతులకు అగ్ని ప్రమాదంలో తమ కళ్ళ ఎదుటే మిర్చి పంట కాలి బూడిదైపోయి ఆశలు ఆవిరి అయిపోయిన దుస్థితి ఎదురైందని రైతులకు మనోధైర్యం కల్పించి వారి కుటుంబ అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం చేయాలని ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి 100% పరిహారం ఇప్పించేందుకు జిల్లా అధికార యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, బాధిత రైతులు పాల్గొన్నారు



## కొత్తగూడలో ఘనంగా హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ

•పాల్గొన్న ఎస్సై రాజ్ కుమార్



మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ ఏప్రిల్ 22

(అక్షరం న్యూస్ ) కొత్తగూడ మండలంలోని హనుమాన్ ఆలయంలో ఈరోజు హనుమాన్ ఉత్సవ విగ్రహ ఆవిష్కరణ వేడుక అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమంతుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం హనుమాన్ సేవ సమితి కమిటీ సభ్యులు ఎస్సై రాజ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... విగ్రహదాతలు ముందుకు రావడం చాలా సంతోషమని అన్నారు. హనుమాన్ సేవ సమితి కమిటి ఎస్ఐ గారికి శాలువా కప్పి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.

## మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఇబ్బందులు రావద్దు



•జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల , వేములవాడ (అక్షరం న్యూస్):

వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, రుద్రవరం లోని ఇన్ టెక్ వెల్ ను క్షేత్రస్థాయిలో మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంత్రాల మరమ్మత్తు ఉంటే త్వరితగతిన చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో ప్రాజెక్ట్ లలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీర్లు అన్వర్, సుమలత, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహించిచొద్దు


## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం/21 ఏప్రిల్/ అక్షరం న్యూస్ : నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు సిఫారసు చేస్తామని, కార్పొరేషన్ పరిధిలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో తాగునీటి సరఫరా, చలివేంద్రాల నిర్వహణపై మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిత్యం అందుబాటులో ఉంచాలని, నీటిని అందించే వర్కర్లు చలివేంద్రాల వద్దే ఉండి సేవలు అందించేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలోని 11 ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రజల అవసరాల దృష్ట్యా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో అమృత్ స్కీం కింద మంజూరైన నిధులతో పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి చుక్క నీరు సద్వినియోగం అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## వడ దెబ్బ తగిలి ఒకరు మృతి

•పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన ఎం.పి వంశీ కృష్ణ.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 21/అక్షరం న్యూస్

మందమర్రి పట్టణ పాత బస్టాండ్ శాంతినగర్ కు చెందిన బండారి రాజేష్ గౌడ్ అనే వ్యక్తి మంగళవారం వడదెబ్బ తగిలి మృతి చెందాడు. మృతుడు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మేనల్లుడు కావడంతో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చే వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. వీరి వెంట డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరె,డ్డి ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, ఓడ్నాల శ్రీనివాస్, బండి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# “ఇందిరమ్మ కమిటీల ఇష్టారాజ్యం

•పతి పేదవాడి ఇంటి కలను సాకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందిలి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 22

(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని కోమట్లగూడెం (గామంలో ప్రతి పేదవాడి ఇంటి కలను సాకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కానీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనర్హులను ఎంపిక చేసి ఆ పేర్లనే ఫైనల్ చేయాలని అధికారుల పై ఒత్తిడి తెచ్చినట్టు తెలుస్తోంది. అనర్హుల పేర్లను ఫైనల్ ఎలా చేస్తారని కొందరు అధికారులను నిలదీస్తే తమ చేతిలో ఏం లేదని, అంతా ఇందిరమ్మ కమిటీ చేతిలోనే ఉందనే సమాధానం చెప్పడం గమనార్హం.

అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు..

ములుగు నియోజకవర్గ స్థాయిలోని గంగారం కొత్తగూడ మండలంలో అర్హులుగా ప్రకటించిన వారిలో ప్రభుత్వ కార్యాలయాలో పనిచేసేవారు, భూ స్వాములు, విదేశాల్లో ఉన్నవారు, సొంత ఇల్లు ఉన్నవారు, ఇంతకు ముందు ప్రభుత్వ లబ్ధిపొందిన వారి పేర్లే ఎక్కువగా ఉన్నాయి. అనర్హులకే ఇండ్లు కేటాయించడం పై ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. అనర్హులకు ఇల్లు మంజూరు చేసి గ్రామస్థాయి నేతలు, అధికారులు లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నకిలీపత్రాలు సృష్టించి బిల్లు విడుదల చేయడానికి స్థానిక నేతలు, కమిటీ సభ్యులు రూ.5 వేల నుంచి రూ.15 వేల వరకు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. స్లాబ్? ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, పెంకుటిల్లు ఉన్నా మంజూరు చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామ కార్యదర్శిని, ఎంపీడీఓను నిలదీస్తే అంతా ఇందిరమ్మ కమిటీ చేతిలోనే ఉందనే సమాధానం ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం..

అనర్హులకు ఇండ్లు కేటాయించారని కొందరు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తే కలెక్టర్ హౌసింగ్ పీడీకి రాశారు. రెండువారాల తర్వాత పీడీని ఆరాతీయగా ఎంపీడీఓ చేతిలోనే ఉందని పేర్కొనడం గమనార్హం. అనర్హులకు ఇండ్లు కేటాయించిన అధికారులను సస్పెండ్ చేయాలని, సరైన విచారణ చేపట్టి అర్హులకు కేటాయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తుఫాన్ బాధితులకు మొండి చేయి...

మండలంలో మోంథా తుఫాన్ కారణంగా పలు గ్రామాల్లో ఇళ్లు కూలిపోవడంతో అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ప్రభుత్వం తరఫున తక్షణ సహాయంగా రూ.15 వేల చొప్పున అందించి, అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహాలు మంజూరు చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. మొదటి విడతలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజంగా ఇళ్లు కోల్పోయిన బాధితులను పక్కన పెట్టి నచ్చిన వారికి ఇళ్లను కేటాయిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దపల్లి ఈద్గా కాలనీలో దారుణ హత్య.

•కుటుంబ కలహాల కోణంలో దర్యాప్తు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి పట్టణంలోని ఈద్గా కాలనీలో మంగళవారం జరిగిన అనుమానాస్పద ఘటన స్థానికంగా కలకలం రేపింది. సయ్యద్ జాబీర్ అనే వ్యక్తి మృతదేహం లభ్యమవడంతో ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానిక సమాచారం ప్రకారం, జాబీర్‌కు రెండు వివాహాలు జరిగినట్లు తెలిసింది. మొదటి భార్యతో విడాకులు జరిగి, ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు. అనంతరం ఆయన రెండవ వివాహం చేసుకోగా, ఆ భార్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నట్లు వెల్లడైంది. ఇటీవల కొంతకాలంగా రెండవ భార్యతో కుటుంబ సంబంధిత విభేదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జరిగిన ఈ ఘటనకు కుటుంబ కలహాలు కారణమై ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, అసలు కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది సమాచారం అందుకున్న వెంటనే పెద్దపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. క్లూస్ సేకరణ, స్థానికుల వివరాలు నమోదు చేయడం వంటి ప్రక్రియలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సంబంధిత వ్యక్తులను ప్రశ్నిస్తూ, అన్ని అంశాలను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఈద్గా కాలనీలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికుల్లో ఆందోళనకు కారణమైంది. పోలీసుల దర్యాప్తు అనంతరం నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది

## నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి.

•ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు సద్వినియోగం చేసుకోవాలి.

•హౌసింగ్ పీడీ రాజేశ్వర్.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి రూరల్/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ –:

మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు చివరి దశ నిర్మాణ పనులు నెలాఖరులోగా పూర్తి చేసుకునేలా దృష్టి సారించాలని పెద్దపల్లి జిల్లా హౌసింగ్ పీడీ రాజేశ్వర్ ఆదేశించారు. ప్రాజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం దేవునిపల్లి, అప్పన్నపేట, గోపయ్యపల్లి, కనగర్తి, బ్రాహ్మణపల్లితోపాటు పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు సడలించిన దృష్ట్యా లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. చివరి దశలో ఇంటి బయట ప్లాస్టింగ్ పనులు పూర్తి చేసి, బయటి తలుపులు బిగించుకొని, బయటి గోడలకు రంగు వేసి గృహ ప్రవేశాలు చేసుకుని బిల్లు పొందే వెసులుబాటు కల్పించారని వివరించారు. నివాసయోగ్యంగా ఉండేలా ఇండ్ల నిర్మాణ పనులు తక్షణమే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి పనులు పూర్తి చేసిన లబ్దిదారులకు వెంటనే చివరి బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అయితే ఇబ్బందులు పడతారని, అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత లబ్దిదారులదేనన్నారు.

ఇండ్ల నిర్మాణాలు 100 శాతం పూర్తయ్యేలా నిత్యం గృహనిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ పరమా చారి, ఏఈ రహమాన్, పంచాయితీ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు

## నేతకాని జాతి ఉనికిని కాపాడాలి

•గెజిట్‌లో తప్పుడు గణాంకాలపై జిల్లా అధ్యక్షులు గొల్లె రాజకుమార్ ఆగ్రహం.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 15 లక్షల జనాభా కలిగిన నేతకాని కులస్థులకు ప్రభుత్వ గెజిట్ గణాంకాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని నేతకాని సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లె రాజకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ సామాజిక వర్గం 15 లక్షల మంది ఉన్నప్పటికీ,ప్రభుత్వ రికార్డుల్లో కేవలం ఒక లక్షా 30 వేల మందిగా చూపడం దారుణమన్నారు.గత ప్రభుత్వాల కాలంలో ఎస్సీ జాబితాలో కాలమ్ నంబర్ 22లో తమ జనాభా వివరాలు స్పష్టంగా ఉండేవని,కానీ ప్రస్తుతం గెజిట్‌లో తమ జాతి ఉనికినే కనుమరుగు చేసేలా గణాంకాలను పొందుపరిచారని ఆయన మండిపడ్డారు.తక్షణమే నేతకాని సామాజిక వర్గంపై సమగ్ర సర్వే నిర్వహించి,వాస్తవ జనాభా ప్రాతిపదికన గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జనాభా సంఖ్యను తక్కువగా చూపడం వల్ల తమ జాతి బిడ్డలు విద్యా,ఉద్యోగ మరియు రాజకీయ అవకాశాల్లో తీవ్రంగా వెనుకబడిపోతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని,నేతకాని జాతిని గెజిట్‌లో సముచితంగా చేర్చి న్యాయం చేయాలని కోరారు.తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని యెడల,రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు మరియు భారీ ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు మంచినీళ్ల బాబునాథ్,దుర్గం జగన్,గోదావరి శ్రీనివాస్,మాదాసు సుధాకర్,దుర్గం కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మక్కల రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

- రైతులు ఎవరు అధైర్యపడద్దు..
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో మక్కల కొనుగోలు కేంద్రంతో పాటు సింగిల్ విండో సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్, స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు గారు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసే కూరగాయల మార్కెట్ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది మరియు అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. వేసంగి పంటను కొనుగోలు చేసి బాయిల్డ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లి సంబంధిత కేంద్ర మంత్రికి విన్నవించడం జరిగింది అన్నారు. రైస్ మిల్లులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. మక్కలు వరి పండించిన రైతులెవరు అధైర్య పడవద్దని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలుపు దోపిడి చేశారని 15 కిలోల నుండి 20 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయని అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 17% తేమ శాతం, మక్కలకు 14% మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవసాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా • చూడాలని అధికారులకు సూచించారు. అలాగే రైతుల వివిధ రకాల ధాన్యానికి సంబంధిత రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజలతో పాటు మక్కలను కొనుగోలు చేస్తామని ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, డీసీఓ శ్రీమాల, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కూర మల్ల రెడ్డి,మున్సిపల్ చైర్మన్,నూగిల్ మల్లయ్య, డిఎంఓ ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

## మందమర్రి రైల్వే స్టేషన్ సమస్యలు పరిష్కరించండి

•-వి.హెచ్.పి.ఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ.



మంచిర్యాల జిల్లా / మందమర్రి/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ -:

మందమర్రి రైల్వే స్టేషన్ లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వి.హెచ్.పి.ఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణకి కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. మందమర్రి రైల్వే గేట్ సమీపంలో అండర్ బ్రిడ్జి గత ఐదు సంవత్సరాల నుంచి కొనసాగుతూనే ఉందనీ ఇప్పటివరకు బ్రిడ్జి పనులు పూర్తికాలేదన్నారు. రైల్వే మెయిన్ లైను మూడవ లైను వేసి నందున రైల్వే గేటు మూసి వేయబడినది గేటు మూసి వేయబడినందున నార్లాపూర్ ఊరు రామకృష్ణాపూర్ మందమర్రి ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అండర్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి అయ్యేవిధంగా రైల్వే ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రజలకు అండర్ బ్రిడ్జి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. మందమర్రి రైల్వే స్టేషన్ లో రామగిరి ప్యాసింజర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ టతెలంగాణఊ సింగరేణి ప్యాసింజర్ రైళ్లు ప్రయాణికుల సౌకర్యార్థం నిలుపుదల చేయాలన్నారు. రైల్వేస్టేషన్లో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి మూడో లైన్ వరకే పరిమితం చేశారు దానిని పూర్తిగా నాలుగో లైన్ పై నుండి మందమర్రి పోయే ప్రయాణికులు సౌకర్యార్థం పూర్తిగా నిర్మించాలన్నారు. నూతనంగా నిర్మిస్తున్న మందమర్రి రైల్వేస్టేషన్లో వికలాంగుల వృద్ధుల సౌకర్యార్థం లిఫ్ట్ సౌకర్యం కల్పించాలన్నారు.మందమర్రి రైల్వే స్టేషన్ లో టికెట్ బుకింగ్ కౌంటర్ ఇరువైపులా ఏర్పాటు చేయాలని కోరారు. ఈసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎం.పి నీ కోరారు.

## అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్స్ అందజేత

•-పంపిణీ చేసిన కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 21/అక్షరం న్యూస్ -:

అంగన్వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సెల్ ఫోన్లను మంగళవారం చెన్నూరు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ టీచర్లకు అందిస్తున్న సెల్ ఫోన్లను సద్వినియోగం చేసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మండలంలోని లబ్ది దారులకు కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసారు. ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారనీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూరుతుందన్నారు. ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు ప్రతి లబ్ది దారులకు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల నిధులతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ప్రజల సొమ్మును వృథా చేసిందన్నారు. నువ్వు ఏమి అభివృద్ధి చేయలేదనే నిన్ను ప్రజలు ఒడగొట్టారని కేవలం సోషల్ మీడియాను అడ్డు పెట్టుకొని ప్రభుత్వం మీద అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడు బాల్క సుమన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేను గెలిచాక ఇక్కడ అనేక అభివృద్ధి పనులు చేపట్టాననీ చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఇక్కడ యువతకు ఉపాధి కల్పించడానికి జర్మనీ సంస్థ టామ్ కామ్ తో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. యువకులు జర్మనీలో ఉపాధి పొందాలంటే మా కార్యలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు.

## సబ్ కలెక్టర్ ఉమ హారతి కి వినతి పత్రం సమర్పించిన టీఎస్ యుటిఎఫ్



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్/ఏప్రిల్ 21/ అక్షరంన్యూస్ :సంగారెడ్డి జిల్లా నారా యణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతిను మ ర్యాద పూర్వకంగా కలసి అధిక వేడిమి దృ ష్ట్యా సెన్సస్ ట్రైనింగ్ క్లాసులు ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం1.00 వరకు ని ర్వహించాలని అదేవిధంగా ఏప్రిల్ 23వ తే దీన పాఠశాల చివరి పని దినం మరియు పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఉన్నందున సెన్సె స్ ట్రైనింగ్ క్లాసులను ఏప్రిల్ 23వ తేదీకి బదులు ఏప్రిల్ 24వ తేది నుండి రెండో వి డత ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ పక్షాన వినతిపత్రం అందజేశారుఈకార్య క్రమంలోటిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## దళారుల నమ్మి రైతులు మోసపోవద్దు



చిగురుమామిడి/ఏప్రిల్ 21 /(అక్షరం న్యూస్)

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం చిగురు మామిడి మండలం లోని ఇందుర్తి గ్రామంలో హైదరాబాద్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ (హకా) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 'ఏ ' గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలు కి రూ,2389, " బి గ్రేడ్ ధాన్యానికి 2369 మద్దతు ధర ఇవ్వబడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపుల నరేందర్, ఉప సర్పంచ్ చింతపూల అనిల్, మండల వ్యవసాయ అధికారి పూర్ణ చందర్, వార్డు సభ్యులు , తోట లక్ష్మణ్,ఉమ్మార్, తిరుపతి, కిరణ్, హక సెంటర్ ఇంచార్జ్ పోన్నం తిరుపతి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు హాజరైన ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా/మనూర్ /ఏప్రిల్21 /అక్షరంన్యూస్ :

మానూర్ మండల పరిధిలోని తుమ్నూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్స వం మంగళవారం అత్యంత వైభవంగా జరి గింది.ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ని యోజకవర్గ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీ వరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడు తూప్రపంచ దేశాలు గర్వించదగ్గ గొప్ప మే ధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొని యాడారు.వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కి, అంటరానితనంనిర్మూలనకు ఆయన చే సిన కృషిచిరస్మరణీయమనిఅన్నారు ఆ యన రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామా న్యులకు సైతం సమాన హక్కులు, గౌరవం లభిస్తున్నాయని గుర్తుచేశారు.ప్రతిఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకు నివిద్యతోనే సమాజంలో గొప్ప మార్పు తీ సుకురావాలని పిలుపునిచ్చారు.గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం అ భినందనీయమని, అది రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనితెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజీవ్ ,దత్తు బిరధర్ మానూర్ మండల సర్పంచు ల ఫోరం అధ్యక్షులు ,హన్మయ్య, భారత్ శ్రీ శైలం,సర్పంచ్ లు,బ్రహ్మానంద్ రెడ్డి మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్,అంబేద్కర్ విగ్రహా దా త స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్, కామారెడ్డి రక్తదాతల సమూహా సేవలు అభినందనీయం

- జిల్లాన్యాయసేవాధికారిక సంస్థ కార్యదర్శి : నాగరాణి
- రక్తదాతలకు హెల్మెట్ లు అందజేత




కామారెడ్డి:ఎల్లారెడ్డి/ఏప్రిల్ 21/అక్షరం న్యూస్: ఐవిఎఫ్, కామారెడ్డి రక్తదాతల స మూహా సేవలు అభినందనీయమని కామా రెడ్డి సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సే వాధికారికసంస్థకార్యదర్శి నాగరాణి అన్నా రు.మంగళవారం కామారెడ్డి రక్తదాతల స మూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ యంతి సందర్భంగా తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వ హించిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థకార్యదర్శి నాగ రాణి మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాత లని, మహనీయుల జయంతుల సందర్భం గారక్తదానశిబిరంనిర్వహించడం అభినంద నీయమనిఅన్నారు.సామాజిక సేవా కార్య క్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బా లునుప్రత్యేకంగాఅభినందించారు.హెల్మెట్ లను ధరించి వాహనాలను నడపాలని, ట్రా ఫిక్ నిబంధనలను పాటించాలనిసూచిం చారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఐవిఎ ఫ్ కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీఎ స్టీఉపాధ్యాయసంఘాలనుఅభినందించారు. అనంతరం రక్తదాతలకు తనచేతుల మీదుగాహెల్మెట్లను ప్రశంసాపత్రాలను అం దజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ,ఐవి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ప్ర ధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికా రి కన్వ వెంకటేష్, ఆధ్యాత్మికవిభాగం అధ్య క్షులు ఎల్లంకి సుదర్శన్,ప్రధానకార్యదర్శి ఎ ర్రం విజయ్ కుమార్,యువజన విభాగం అ ధ్యక్షులు ఎర్రంఈశ్వర్, కొమిరిశెట్టి గంగరా జం,అర్వపల్లి రమేష్,కూర దిగంబర్, తాటి పాములసుధాకర్ తదితరులుపాల్గొన్నారు

## అనుమతి లేకుండా బోర్లు బోరు లారీ సీజ్

•మహిళా రైతు ఫిర్యాదు.. రెవెన్యూ అధికారుల చర్యలు




చిగురుమామిడి/ఏప్రిల్ 21; అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలంలోని నవాబు పేట గ్రామంలో అనుమతులు లేకుండా సాగుతున్న బావి తవ్వకాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. గ్రామానికి చెందిన బోయిని లక్ష్మీ అనే మహిళా రైతు సర్వే నంబర్లు 735, 736/ఈ పరిధిలో ఉన్న తన వ్యవసాయ భూమి పక్కనే, మరో రైతు రవీందర్ రెడ్డి అనుమతి లేకుండా గత వారం రోజులుగా బావి తవ్వకాలు చేపట్టి, సైడ్ బోర్లు వేయిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 19న బోరు లారీని తీసుకువచ్చి సంబంధిత శాఖ అనుమతి లేకుండానే బోర్లు వేయించారని గుర్తించిన లక్ష్మీ, సోమవారం చిగురుమామిడి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, జీపీఓ శ్రీనివాస్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. పరిశీలనలో అనుమతులు లేకుండా బోర్లు వేయిస్తున్న విషయం నిజమని తేలడంతో అధికారులు బోరు లారీని సీజ్ చేసి, తదుపరి చర్యలు ప్రారంభించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్ డి ఓ: ఆర్ ప్రభాకర్.

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 21/అక్షరంన్యూస్: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మాచాపూర్ వరి కొను గోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఆర్ డి ఓ రొడ్డ ప్ర భాకర్ మంగళవారం పరిశీలించారు. కొను గోలు కేంద్రానికి వచ్చిన ధాన్యంనిల్వలపై ఆ రా తీశారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరంఆయనమాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యా న్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాల నిసూచించారు.తూకంవేసినబస్తాలను వెం టనే అలాట్ చేసిన రైస్ మిల్లులకు తరలిం చాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు.ఈకార్యక్రమంలో ఆయన వెంటతహ సిల్దార్ ప్రేమ్ కుమార్ ఐకెపి ఎపిఎం సీసీలు రైతులు పాల్గొన్నారు



# క్రీడల్లో గెలుపోటములు సహజం





### టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)

పాల్వంచ : క్రీడల్లో గెలుపోటములు సహజమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. పాల్వంచ సంగం ప్రీమియర్ లీగ్ సీజన్ 4 టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ ముగింపు పోటీలకు ముఖ్య అతిధిగా టీపీసీసీ నాగా సీతారాములు హాజరయ్యారు. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మెంటం బలరాం, చింతల లక్ష్మణ్, పిల్లి సర్వేశ్, తిరుమలరెడ్డి శరత్, బోరం యేసు, రెంటాల సుందర్రావు పాల్వంచ మండలం కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెంటం రాము లతో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని, మాదకద్రవ్యాలు వదిలి క్రీడల పట్ల మక్కువ చూపి మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని క్రీడా స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించి సమస్య పరిష్కార మార్గాలకు పాటుపడాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం గ్రామ సర్పంచ్ బానోతు రవికుమార్,నాగారం సర్పంచ్ దారావత్ స్వప్న ,45వ డివిజన్ కార్పొరేటర్ దంతేబోయిన నరేష్ , నారాయణరావుపేట ఉప సర్పంచ్ సంతోష్, ఓబీసీ పట్టణం అధ్యక్షులు జయప్రకాష్ ,ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల. వెంకటేశ్వర్లు,. మోదుం పారపు గణేష్, కంటి నరేష్, పాకాల కార్తీక్, అడ్వకేట్ శోభారాణి, స్వాతి స్కూల్ చైర్మన్ నీలిమ, బృందావన్ రెస్టారెంట్ జై పార్క్ ఓనర్ జిల్, సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వర్లు, ప్రముఖ జర్నలిస్టు శనగ రామచంద్ర రావు, సాయిచంద్ మరియు టిఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి





### -ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 21: దేశానికి వెన్నుముకగా నిలుస్తున్న రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

వేస్తుందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని వెల్ది గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు, ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేం ద్రంను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ

వెల్ది పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని. పేద ప్రజలకు ఉపయోగపడే మరో కొత్త పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని అన్నారు. రాష్ట్రంలోని ఒక కోటి 10 లక్షల కుటుంబాకు ఇందిరా భీమా పథకం ద్వారా ఇంటి యాజమాని చనిపోతే ఆ కుటు బానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనుందని అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికయిన రెండేళ్లలో వెల్ది గ్రామానికి వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.1.50 కోట్లు మంజూరయ్యాయని, రఘునాథపల్లి నుండి వెల్ది మీదుగా ఆశ్వరావుపల్లి వరకు బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.14.25 కోట్ల ప్రతిపాదనలు పంపించగా, ఇటీవలే 'హ్యామ్ ' కింద మంజూరు వచ్చిందని, త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించేటట్లు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వెల్లి ఎస్సీ కాలనీ నుండి రఘునాథపల్లి వెళ్లే రోడ్డు మధ్యలో ఉన్న వాగుపై శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండో విడతలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు మంజూరు ఇవ్వడంతో పాటు మరో 20 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని, తెలి పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, గొరిగి రవి, సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు, ఐకేపి ఏపిఎం వినీల, లింగాజీ, కోళ్ల రవి, చెంచు రమేష్, పెండ్లి లావణ్య, సంకె పుష్ప, చెరుకు శ్యామల, ఎం.పద్మ, బత్తిని మల్లేష్, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ భాషా మియా సిద్దేష్, తోటకూరి రమేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు





# ఫార్మాసిటీ భూముల్లో సాగు కుదరదు

- రైతులను హెచ్చరించిన అధికారులు
- క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన

రంగారెడ్డి,ఏప్రిల్21 ఫార్మాసిటీ భూములకు సంబంధించి రంగారెడ్డి జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులు ఇకపై అక్కడ వ్యవసాయం చేయకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను ఆర్డీవో అనంతరెడ్డి శనివారం స్వయంగా పరిశీలించారు. నానక్ నగర్, మేడిపల్లి, కుర్మిద్ద, తాటిపర్తి గ్రామాల్లో పర్యటించిన ఆయన.. అక్కడి అసైన్డ్ భూముల స్థితిగతులను అంచనా వేశారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జారీ చేసిన తాజా ఆదేశాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు.గతంలోనే ఫార్మాసిటీ నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 14 వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించింది. ఈ భూములకు సంబంధించి రైతులకు ఇప్పటికే పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడం జరిగిందని ఆర్డీవో గుర్తుచేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందుకున్న రైతులు, రాబోయే వర్షాకాలం సీజన్లో సేకరించిన భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు వేయకూడదని, ఎలాంటి పంటలు సాగు చేయవద్దని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నష్టపరిహారం పొందిన తర్వాత ఆ భూమిపై హక్కులు ప్రభుత్వానికే ఉంటాయని, కాబట్టి అక్కడ వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. రైతులు అధికారుల సూచనలను పాటించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో స్థానిక తహశీల్దార్ అయ్యప్పతో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. హైదరాబాద్ శివార్లలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఫార్మాసిటీ ప్రాజెక్టుపై గత కొంతకాలంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. భూముల స్వాధీనం విషయంలో ప్రభుత్వం పక్కాగా వ్యవహరిస్తోంది. గతంలో భూసేకరణ సమయంలో కొన్ని గ్రామాల రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ.. మెజారిటీ రైతులకు పరిహారం అందించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూములను అభివృద్ధి పనులకు సిద్ధం చేస్తున్న తరుణంలో.. అక్కడ మళ్లీ సాగు చేపడితే పనులకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరైనా ఆదేశాలు ధిక్కరించి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# భూ రికార్డుల్లో 'సువర్ణాధ్యాయం

- కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్.. రాష్ట్రంలో కొత్త శకం..
- భూధార్‌తో రైతు హక్కుకు శాశ్వత భరోసా.. పాలేరు గడ్డపై సంస్కరణల జెండా
- ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా 'భూభారతి' అమలుకు మంత్రి పొంగులేటి అంకురార్పణ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21( అక్షరం న్యూస్)

కూసుమంచి: తెలంగాణ రెవెన్యూ చరిత్రలో మంగళవారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న భూ తగాదాలకు చరమగీతం పాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సర్వే మ్యాప్ ఆధారిత రిజిస్ట్రేషన్' ప్రక్రియ పట్టాలెక్కింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కుసుమంచి మండలం నుంచి ఈ విప్లవాత్మక మార్పుకు అంకురార్పణ చేశారు. రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని, ఆ హక్కుకు సర్వే మ్యాప్ మరియు భూధార్‌తో రక్షణ కల్పించినప్పుడే రైతు కుటుంబానికి భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

### మ్యాప్ ఉంటేనే రిజిస్ట్రేషన్.. వివాదాలకు శాశ్వత చెక్..

గతంలో రిజిస్ట్రేషన్ అంటే కేవలం కాగితాల మీద రాసుకునే దస్తావేజులు మాత్రమే ఉండేవి. దీనివల్ల సరిహద్దు వివాదాలు తలెత్తి రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ 'భూభారతి' చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ సమయంలో ఆ భూమికి సంబంధించిన స్పష్టమైన సర్వే మ్యాప్ (ఎల్ పి ఎం) ఉండటాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని సర్వే నంబర్ 156/ఇ/1 లో గల ఒక ఎకరా నాలుగు గుంటల భూమికి సంబంధించి రాష్ట్రంలోనే తొలి 'మ్యాప్ ఆధారిత' రిజిస్ట్రేషన్ జరిగింది. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన రైతు భాగం కిషన్ రావు తన భూమిని, అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావుకు విక్రయించగా.. తహసీల్దార్ కార్యాలయంలో భూమి హద్దులతో కూడిన మ్యాప్‌ను జతచేసి ప్రక్రియను పూర్తి చేశారు. దీనివల్ల భవిష్యత్తులో పొరుగు రైతులతో వచ్చే సరిహద్దు తగాదాలకు ఇకపై తావుండదు.

### భూమికి విశిష్ట గుర్తింపు.. 'భూధార్'తో పక్కా భద్రత..

మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టే, ఇకపై ప్రతి భూకమతానికి ఒక విశిష్టమైన 'భూధార్' నెంబర్‌ను ప్రభుత్వం కేటాయిస్తోంది. కూసుమంచిలో జరిగిన ఈ చారిత్రక రిజిస్ట్రేషన్‌కు '795+జఎణజఖూజీ7ఎ0' అనే భూధార్ సంఖ్యను (భూ కమత పటము–1) కేటాయించారు. దీనివల్ల భూమి యజమాని వివరాలు, విస్తీర్ణంపై ఎలాంటి సందేహాలకు తావుండదు. యాజమాన్య హక్కులను శాశ్వతంగా నిర్ధారించడమే కాకుండా, ఎవరైనా స్వచ్ఛందంగా తమ ఆస్తుల సర్వే సర్టిఫికేట్ పొందాలనుకుంటే కూడా దరఖాస్తు చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది. ఈ విధానం ద్వారా భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకత వస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

### ఐదు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్.. దేశానికే దిక్సూచి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ రూపొందించిన 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఈ నెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలాల్లో ఈ కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. పాతకాలపు గొలుసు సర్వేలకు స్వస్తి పలికి, అత్యాధునిక 'రోవర్ల' సహాయంతో కచ్చితమైన కొలతలు తీస్తున్నారు. ఈ వినూత్న విధానం త్వరలోనే దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలవనుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# దస్తగిరి హత్యపై ప్రభుత్వం సీరియస్

### నిత్యానంద రెడ్డి కోసం పోలీసుల గాలింపు

కడప,ఏప్రిల్21 నగరంలో జరిగిన వైసీపీ కార్యకర్త పెద్దదస్తగిరి హత్య కేసుపై ప్రభుత్వం సీరియస్ అయింది. పోలీసులు లోతుగా విచారణ చేస్తూ కేసును అన్ని కోణాల నుంచి పరిశీలిస్తున్నారు. హత్య వెనుక ఉన్న కారణాలను బయటపెట్టడానికి ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. దస్తగిరి హత్యతో సంబంధం ఉన్న వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నిత్యానంద రెడ్డిని వీలైనంత త్వరగా అరెస్ట్ చేసి విచారించాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.హతుడు పెద్దదస్తగిరి ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో వైసీపీ నేతలకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 145 ఎకరాల భూములకు సంబంధించిన పత్రాలు ఉన్నాయి. ఈ భూముల మొత్తం విలువ 100 కోట్ల రూపాయలకు పైగా ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి నివాసంలో గత రాత్రి నాలుగు గంటల పాటు పోలీసులు తనిఖీలు చేపట్టారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు చేపట్టిన విచారణతో వైసీపీ నేతల్లో టెన్షన్ నెలకొంది.


# కాకినాడలో ఉద్రిక్త పరిస్థితులు

### ఎమ్మెల్సీ అనంతబాబు నివాసంలో సోదాలు

### అందుబాటులో లేని ఎమ్మెల్సీ

కాకినాడఏప్రిల్21 కాకినాడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు సంబంధించిన కాకినాడలోని అపార్ట్‌మెంట్‌లో పోలీసులు మంగళవారం ఆకస్మికంగా సోదాలు చేపట్టారు. ముగ్గురు సీఐల బృందం అక్కడికి వెళ్లి సోదాలు నిర్వహించినట్లు సమాచారం. ఈ పరిణామం డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుతో సంబంధం ఉన్నదిగా తెలుస్తోంది. సాక్ష్యాల ఆధారంగా ఆయనను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, పోలీసులు చేరుకునే సమయానికి అనంతబాబు అక్కడ లేకపోవడం గమనార్హం. పోలీసులు వస్తున్నారనే సమాచారాన్ని ముందుగానే తెలుసుకొని ఆయన పరార్ అయినట్లు తెలుస్తోంది. అనంతబాబు కోసం పోలీసులు గాలింపు చర్యలు వేగవంతం చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ప్రభావితం చేయడానికి అనంతబాబు ప్రయత్నించారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సాక్షుల నుంచి సేకరించిన సమాచారం, ఆధారాల ఆధారంగా పోలీసులు ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# వాతావరణ హెచ్చరికలు గుణపాఠం కావాలి !



హైదరాబాద్,ఏప్రిల్21 భగభగమండుతున్న ఎండలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. దీనికితోడు ఈ యేడు వర్షాలు కూడాతక్కువేనని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలా జరుగుతోంది. ఏటా హెచ్చరికలు వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రజలకు బాధ్యత లేకుండా పోతోంది. అదేపనిగా నదుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికి వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. బయటకు వెళితే ఎక్కడైనా చెట్టునీడ కనిపించడం లేదు. ఇకపోతే ఇప్పటికే రైతులకు ఎరువులు అందడం లేదు. నీటి పారకం తగ్గింది.వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. నీటిని సక్రమంగా వాడుకునే పద్దతులు నేటికీ అమలు కావడం లేదు. అధికంగా ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతోంది. ఒకవైపు అమెరికా యుద్ధోన్మాదం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ ఈపాటికే హెచ్చరించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే, జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చుని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. పరిస్థితులను ముందే గమనించి వచ్చే వర్షాకాలానికి తగిన ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. సాగునీటికి అవసరమైన వర్షాలు ఎలా ఉన్నా మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందు చూపుతో ఆధారపడి ఉన్నాయి. ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వల్ల, విత్తనాలూ, ఎరువులూ సమకూర్చక పోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురవుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను గుర్తించి ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకుల సంక్ష్యం కావాలి. ఏటా ఖరీఫ్ కాలం అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా చూస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే అయినా పాలకులు దృష్టిలోపం కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కూలీల కొరత కూడా తీవ్రంగా ఉంటోంది. జనాభా అత్యధికంగా ఉన్నా రైతులకు కూలీలు దొరకడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోడంతో యువరైతులు వ్యవసాయం వదిలేస్తున్నారు. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం సమస్యగా మారింది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప-అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమాకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. సాగుకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించాలి. అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాంతంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి. ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూలతలు పొటమరిస్తున్న వేళ పాలకులు ముందుచూపుతో సాగాలి. ఇకపోత తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వేసవిలో సమస్య తీవ్రత కనిపిస్తోంది. తెలంగాణ, ఎపిల్లో ఎప్పటికప్పుడు సమస్యలను ఆకళింపు చేసుకుని సాగాలి. ఈ రెండు నెలల పాటు తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# భవన నిర్మాణదారులకు ఊరట

**ఖాళీ స్థలాల పన్నులో 50శాతం రాయితీ**

**పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ**

అమరావతి,ఏప్రిల్21 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణదారులకు, భూయజమానులకు భారీ ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాళీ స్థలాలపై పన్ను చెల్లింపు విధానంలో సవరణలు చేస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన చట్ట సవరణలకు అనుగుణంగా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ అధికారిక జీవోను విడుదల చేశారు. దీని ప్రకారం భవన నిర్మాణ సమయంలో చెల్లించాల్సిన ఖాళీ స్థలం పన్నుపై 50 శాతం రాయితీ లభించనుంది. భవన నిర్మాణ అనుమతి పొంది, నిర్మాణం ప్రారంభించిన సమయం నుంచి ఆ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ అయ్యే వరకు ఈ 50 శాతం రాయితీ వర్తిస్తుంది. గతంలో నిర్మాణం జరుగుతున్న సమయంలో కూడా పూర్తి స్థాయిలో పన్ను చెల్లించాల్సి వచ్చేది, ఇప్పుడు ఆ భారాన్ని ప్రభుత్వం సగానికి తగ్గించింది. మున్సిపల్ చట్టాల్లోని నిబంధనల వల్ల నిర్మాణదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించడానికి, సామాన్యులపై భారం తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ మేరకు చట్ట సవరణ బిల్లును ఆమోదించారు. పెద్ద ప్రాజెక్టులు నిర్మించే సమయంలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ రావడానికి ఏళ్ల సమయం పడుతుంది. అప్పటివరకు ఖాళీ స్థలం పన్ను భారం సగానికి తగ్గడం వల్ల ప్రాజెక్టు వ్యయం తగ్గుతుంది. వ్యక్తిగత గృహ నిర్మాణదారులకు కూడా ఈ రాయితీ వర్తిస్తుంది.

# వర్తక సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులువనమా విశ్వేశ్వరరావు దంపతులకు వివాహ వార్షికోత్సవం వేడుకలు





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 వైరా (అక్షరం న్యూస్)

వర్తక సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు వనమా విశ్వేశ్వరరావు వారి సతీమణి మణికుమారి దంపతుల 47వ వివాహ వార్షికోత్సవం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట కృష్ణార్జున రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమా విశ్వేశ్వరరావు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి, పూలమాలలు వేసి, కేక్ కట్ చేపించి ఘనంగా సన్మానించారు, అనంతరం మాట్లాడుతూ అన్యోన్యంగా ఉండే మీ జంటను చూస్తే చాలా ముచ్చటగా ఉంటుంది. మీరు ఇలాగే మరిన్ని పెళ్లి రోజులు కలిసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు (వాసు),ఆర్యవైశ్య కళ్యాణ మండపం చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఆర్యవైశ్య మండల ప్రెసిడెంట్ మిట్టపల్లి కిరణ్, ఆర్యవైశ్య టౌన్ ప్రెసిడెంట్ దారా కృష్ణ, నంబూరి శ్రీను, కొదుమూరి రవి, వజినేపల్లి రవి,గజ్జల కృష్ణ,కొమిరిశెట్టి శ్రీధర్, సుగ్గల విజయ్, మిట్టపల్లి విజయ్, వజినేపల్లి చక్రవర్తి, ఎర్లపూడి శివశంకర్, కొల్లా రాంబాబు, వేముల కిషోర్, నూకల ప్రసాద్, సత్యంబాబు, వనమా చిన్ని, తేజ, కొప్పురావూరి శబరినాథ్, తెల్లాకుల సందీప్, సుజిత్, అవినాష్,రామారావు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం





**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)

సుజాతనగర్ మండలం సింగభూపాలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు చీలం బసవమ్మ-శ్రీను మరియు చెవుల కృష్ణవేణి - శ్రీను దంపతులు తమ సొంత ఇంటిలోకి అడుగుపెట్టడంతో వారికి నూతన వస్త్రాలు బహూకరించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని, రానున్న రోజుల్లో మరింత మంది పేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని,

ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకన్న , కొత్తగూడెం కార్పొరేషన్ 45వ డివిజన్ కార్పొరేటర్ దంతెబోయిన నరేష్,ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసబంటి బాబు, నలగొర్ల మల్లయ్య,కట్టెబోయిన శివ,రాచబంటి నాగరాజు,శ్రీను, ఉగ్గం నాగేశ్వరరావు,

మంచినీళ్ళ గణేష్ ,శ్రీను,పరిటాల అశోక్, పెరుగు రాజుమరియు బందుమిత్రులు పాల్గొన్నారు.



# తమిళ భవిష్యత్ కోసం ఎన్‌డిఎకు ఓటేయండి

- పూర్వవైభవం రావాలంటే మార్పు రావాలి
- మోడీ నేతృతత్వంలో దేశానికి సమర్ధ నాయకత్వం
- ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు మీడియా సమావేశం

చెన్నై,ఏప్రిల్21: తమిళ ప్రజల భవిష్యత్తు కోసం తానే స్వయంగా చెన్నైకి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపుతో ఆలోచిస్తారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు ఓటు వేయాలని ఆయన కోరారు. తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశంలో చెన్నై కీలక స్థానంలో ఉందని.. ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. నగర అభివృద్ధి గణనీయంగా మందగించిందని.. చెన్నై ఎయిర్‌పోర్టు పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారు. బెంగళూరు, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందాయని.. ఐటీ, మౌలిక వసతులు, పెట్టుబడుల విషయంలో ముందున్నాయని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తమిళనాడులో సీఎం చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఎన్డీఏకి మద్దతు కోరుతూ చెన్నైలో చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు ఎన్‌డిఎ నేతలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'తమిళనాడుకు గొప్ప చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉంది. ఒకప్పుడు చెన్నై ప్రధాన కేంద్రంగా సినీ పరిశ్రమ, ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉండేవి. నా వివాహం కూడా ఇక్కడే జరిగింది. ఈ నగరంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, అన్నాదురై వంటి మహానుభావులు తమిళనాడులో జన్మించారు. దేశానికి గొప్ప మేధావులను ఈ రాష్ట్రం అందించింది. కానీ, ప్రస్తుతం చెన్నైలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దెబ్బతింది. మహిళలపై నేరాలు సుమారు 59 శాతం మేర పెరిగాయి. కస్టోడియల్ డెత్ కేసులూ పెరిగాయి. నకిలీ మద్యం ఘటనలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. చెన్నై ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. 1995 నుంచి చాలా రోడ్లు అలానే ఉన్నాయి. వర్షాలు పడితే నగరంలో రోడ్లు మునిగిపోతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. ?తమిళనాడుకు కేంద్రం నుంచి సమృద్ధిగా నిధులు వచ్చాయి. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌కు ఎంజీ రామచంద్రన్ పేరు పెట్టింది కేంద్ర ప్రభుత్వమే. ?హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతాయి. ప్రకాశవంతమైన భవిష్యత్, మంచి ఉద్యోగ అవకాశాలు కావాలంటే ప్రజలు ఈసారి జాగ్రత్తగా, తెలివిగా ఓటు వేయాలి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా కొనసాగుతోంది.

## చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ



ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే గాయం కారణంగా ఐపీఎల్ 2026 మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ అధికారికంగా ధృవీకరించడంతో సీఎస్‌కే అభిమానులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. టోర్నీ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో ఇది జట్టుకు పెద్ద లోటుగా మారింది. ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ మాత్రే బ్యాటింగ్ చేస్తుండగా కండరాల గాయానికి (హ్యామ్‌స్ట్రింగ్) గురయ్యాడు. క్రీజులో పరుగు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన ఆయుష్, నొప్పితో విలవిలలాడుతూ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం పరీక్షలు నిర్వహించిన వైద్యులు, గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేల్చారు. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం తమ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. "ఆయుష్ మాత్రే ఎడమ కాలు కండరాల గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకుంటున్నాడు. అతను కోలుకోవడానికి కనీసం 6 నుంచి 12 వారాల సమయం పడుతుంది. ఈ క్లిష్ట సమయంలో అతనికి అండగా ఉంటాం, ఆయుష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం" అని జట్టు యాజమాన్యం పేర్కొంది.ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్, సంజూ శామ్సన్ ఓపెనర్లుగా వస్తుండగా, మూడో స్థానంలో ఆయుష్ మాత్రే నమ్మదగ్గ ఆటగాడిగా ఎదిగాడు. కీలక సమయాల్లో ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో అతను పోషించిన పాత్ర అమోఘం. ఇప్పుడు అతను అందుబాటులో లేకపోవడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేసే సరైన ఆటగాడి కోసం కెప్టెన్, కోచింగ్ బృందం అన్వేషిస్తోంది. మిడిల్ ఆర్డర్‌లో అనుభవజ్ఞులైన ఆటగాళ్లపై ఇప్పుడు అదనపు భారం పడనుంది. ఆయుష్ స్థానంలో కొత్త ఆటగాడిని తీసుకునే అవకాశంపై సీఎస్‌కే ఇంకా స్పష్టత ఇవ్వలేదు. రీహాబిలిటేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు మూడు నెలలు పట్టే అవకాశం ఉండటంతో, అతను వచ్చే దేశవాళీ సీజన్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న చెన్నై జట్టుకు, ఈ మార్పులు ఏ మేరకు కలిసి వస్తాయో వేచి చూడాలి.

## ఐపీఎల్‌లో క్షుద్రపూజల కలకలం..

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్,



చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఒక వింత సంఘటన చోటు చేసుకుంది. సీఎస్‌కే బ్యాటర్ అవుట్ కావడానికి సరిగ్గా కొన్ని సెకన్ల ముందు, ఒక ఎస్‌ఆర్‌హెచ్ అభిమాని నిమ్మకాయతో ఏదో తంత్రం చేస్తున్నట్టుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఇది చూసిన క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అయ్యారు. దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం బీసీసీఐకి అధికారికంగా ఫిర్యాదు చేసినట్టు ఒక లేఖ కూడా బయటకు వచ్చింది. అయితే, ఆ లేఖ ఏఐ సృష్టించిన ఫేక్ లెటర్ అని తేలినా, చర్చ మాత్రం ఆగలేదు. ఈ వివాదంపై ఐపీఎల్ వ్యవస్థాపక చైర్మన్ లలిత్ మోదీ స్పందిస్తూ ఒక పెద్ద బాంబు పేల్చారు. సీఎస్‌కే లేఖ ఫేక్ కావొచ్చు కానీ, ఐపీఎల్‌లో క్షుద్రపూజలు జరగడం మాత్రం పచ్చి నిజమని ఆయన ట్వీట్ చేశారు. "గతంలో ఒక టీమ్ ఓనర్ ప్రత్యర్థి జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఇలాంటి పూజలు చేయించిన విషయం నాకు తెలుసు. 2011 సీజన్‌లోనే దీనిపై ఆధారాలతో సహా సదరు టీమ్ ఓనర్లను హెచ్చరించాను" అని మోదీ పేర్కొన్నారు. అంతేకాదు, ఈ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడింది ఎవరో త్వరలో తాను తీయబోయే సినిమా లేదా టీవీ సిరీస్‌లో బయటపెడతానని ఒక క్లిఫ్ హ్యాంగర్ ఇచ్చారు. క్షుద్రపూజల గోల ఇలా ఉంటే, మైదానంలో ఆట మాత్రం జోరుగా సాగుతోంది. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 11 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆరు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో వారు దుమ్మురేపుతున్నారు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి నాలుగో స్థానంలో ఉండగా.. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ కేవలం ఒకే విజయంతో పట్టికలో అట్టడుగున ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# చాహల్ వద్దు.. కోహ్లీ లాంటోడు కావాలి

బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో తాను డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలను బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కొట్టిపారేసింది. ఇలాంటి వార్తలతో తాను విసిగిపోయానని అసహనం వ్యక్తం చేసింది. కలిసి డిన్నర్ చేసినంత మాత్రాన డేటింగ్ అంటూ ప్రచారాం చేస్తారా? అని మండిపడింది.యుజ్వేంద్ర చాహల్‌తో కలిసి షెఫాలీ బగ్గా ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు వెలువడ్డాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించిన షెఫాలీ బగ్గా.. తనకు చాహల్ వద్దని, కోహ్లీలాంటి అబ్బాయి కావాలని పేర్కొంది. ఇలాంటి చిన్న చూపుతో తాను విసిగిపోయానని పేర్కొంది. వాస్తవం ఏంటో తనకు, తన ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది. తనకు క్రికెటర్లతో డేటింగ్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది.



'ఇది నా వృత్తి. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన నాకు లేదు. నాకు విరాట్ కోహ్లీ లాంటి భాగస్వామి కావాలి. అతను ఎంత బిజీగా ఉన్నా అనుష్క పట్ల చూపించే ప్రేమ, అంకితభావం, ఆరాధన నాకు చాలా ఇష్టం. నా భాగస్వామి నాతో ఉన్నప్పుడు పూర్తిగా నాకే సమయం కేటాయించాలి. నాపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలి. నా పార్ట్‌నర్‌కు లగ్జరీల కంటే ప్రేమించే మనసు,నన్ను కేర్ చేసే గుణం ఉంటే చాలు. ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే నా కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాను. 'అని షెఫాలీ బగ్గా చెప్పుకొచ్చింది. ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీలకు యాంకర్‌గా వ్యవహరిస్తున్న షెఫాలీ.. త్వరలో బాలీవుడ్, సౌత్ ఇండియన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.

# చిక్కుల్లో యూసఫ్ పఠాన్

మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు పోలీసు కేసులకు దారితీసింది. టీమ్ ఇండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు మరియు మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ గొడవ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. ముంబైలో కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు చేరింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు.ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను స్పష్టంగా గుర్తించారు.దాడికి ఉపయోగించిన వెదురు కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను



పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై భారతీయ న్యాయ సంహిత (గతంలో ఐపీసీ) లోని సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), మరియు 3(5) కింద కేసులు నమోదు చేశారు.ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులను కోర్టులో హాజరుపరిచినప్పుడు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ తమ వద్ద బలంగా ఉన్నాయని పోలీసులు కోర్టుకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం కొనసాగుతున్న తరుణంలో,ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం కనిపిస్తోంది.నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ప్రజలు విచక్షణ కోల్పోయి దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై వెళ్లేటప్పుడు సహనం పాటించకపోతే, అది ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# ప్యారడైజ్ కోసం రెండేళ్ల సమయం కేటాయింపు







### నటి కాయదు లోహర్ సంచలన నిర్ణయం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో బాహుబలి వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ప్యారడైజ్' సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ 'ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూ రిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో 'సైజ్ జీరో' కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'ప్యారడైజ్' విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.

## జూన్ 11న డ్రాగన్ మూవీ విడుదల

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందు తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరు కునేలా ఉండేలా చూస్తున్నారు.ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సిని మా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609